# SIR C R REDDY COLLEGE

(AIDED & AUTONOMOUS)

ELURU - 534 007, W.G. DIST. A.P. INDIA

కందుకూరి వీరేశలింగం శతవర్ధంతి సందర్భంగా

## అంతర్జాతీయ సదస్సు International Conference

## साहित्यस्य संस्करणदृक्पथः సాహిత్యం - సంస్కరణ దృక్పథం साहित्य-सुधारवादी दृष्टिकोण

14th & 15th December 2018

Sponsored by UGC (Autonomous Grants)

in Association with
Department of Language & Culture, Govt. of A.P.



# భావవీణ ప్రత్యేక సంచిక

International Journal of Telugu, Literary, Culture & Language Study
Special Edition. Vol - I. Dec - 2018
ISSN No. 2456-4702 (UGC approved Journal No. 42500)

Organised by Telugu & Oriental Languages
(Sanskrit & Hindi)

Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram

(THRICE ACCREDITED AT 'A' LEVEL BY NAAC, BENGALURU : COLLEGE WITH POTENTIAL FOR EXCELLENCE)

AN ISO - 9001:2015 CERTIFIED INSTITUTION

Oct 21, 2022, 11:29

ISSN : 2456-4702 UGS Approved Journal No. 42500

# భావవీణ

*International*

# PEER REVIEW RESEARCH JOURNAL

Vol. 1 (ప్రత్యేక సంచిక) 2018 డిసెంబర్

ప్రధాన సంపాదకులు

**పిట్టా శాంతి**

## అంతర్జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక

సంపాదక వర్గం

**డా. కొండ రవి** అసోసియేట్ ప్రొఫెసర్ మరియు విభాగాధ్యక్షులు, తెలుగు విభాగము

**డా. కె.వి.ఎస్.పి.బి. ఆచార్య** అసోసియేట్ ప్రొఫెసర్ మరియు విభాగాధ్యక్షులు, ప్రాచ్యభాషా విభాగము

**డా. ఆర్.ఎన్.వి.ఎస్. రాజారావు** అసిస్టెంట్ ప్రొఫెసర్ విభాగాధ్యక్షులు, హిందీ విభాగము



# సర్ సి ఆర్ రెడ్డి కళాశాల

(ఎయిడెడ్ & అటానమస్)

ఏలూరు - 534 007, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

AFFILIATED TO ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM
(THRICE ACCREDITED AT 'A' LEVEL NAAC, BENGALURU,
COLLEGE WITH POTENTIAL FOR EXCELLENCE)




Oct 21, 2022, 11:30

భావవీణ ప్రత్యేక సంచిక
ISSN : 2456-4702

BHAVA VEENA SPECIAL ADDITION
UGS Approved Journal No. 42500

# ఆధునిక అభ్యుదయవాది గురజాడ

**లక్కోజు నరసింహారావు**
గ్రంధాలయాధికారి,
వైవిఎస్ఆర్ గౌవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, కైకలూరు.
ఫోన్:9492218206
gmail: lakkoju1971@gmail.com

**డా॥బి.వి.లీలారాణి**
రీడర్ ఇన్ తెలుగు,
వైవిఎస్ఆర్ గౌవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, కైకలూరు.
ఫోన్:944071216
gmail: leelaranib.v@gmail.com

తెలుగుసాహిత్యంలో గురజాడది ప్రత్యేకస్థానం. ఆయన ఆధునిక కవిత్వానికి యుగకర్త. వ్యవహారిక భాషను తన రచనల్లో వాడి, దానికి పుస్తకభాషా స్థాయిని కల్పించిన మహనీయుడు. అభ్యుదయ కవితాపితామహునిగా ప్రసిద్ధ గాంచిన గురజాడ తన అభ్యుదయ కవిత్వం ద్వారా శ్రీశ్రీ, ఆరుద్ర, దాసరధి, కాళోజి మరియు చలం మొదలైన కవులకు మార్గదర్శకుడైనాడు.

"అభ్యుదయం" అనే మాటకు మంగళం, సుభం అనే నైఘంటికార్థాలు ఉన్నప్పటికి ఆధునిక సందర్భంలో "ప్రోగ్రెస్" అన్న ఆంగ్ల పధానికి సమానర్ధకంగా "అభ్యుదయం" అనే పదాన్ని వాడుతున్నాం. పురోగమనం, ప్రగతిశీలమనే స్థూలార్థాన్ని గ్రహిస్తున్నాం. తెలుగు సాహిత్యంలో సామాజిక చైతన్యం, వాస్తవికత, సమసమాజ నిర్మాణం మొదలైన అభ్యుదయ భావాలు అభ్యుదయ కవిత్వం ద్వారా ప్రవేశపెట్టబడ్డాయి. ఈ ఆధునిక అభ్యుదయ కవిత భావాలకు గురజాడను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది తెలుగుకవులు ఆధునిక అభ్యుదయ కవిత్వాన్ని ముందుకు తీసుకెళ్ళారు.

ఆధునిక నవయుగ వైతాళికుడు, అభ్యుదయవాది, మానవతావాది, సంఘసంస్కర్త మరియు సాహిత్యములో విశేష కృషి చేసి తన రచనలు ద్వారా ఆనాడు సమాజంలోని చెడుని ఎండగట్టి మంచిని ప్రోత్సహించడం కన్నా సాహిత్య ప్రయోజనమేముందని భావించిన గురజాడ అప్పారావు తన రచనలైన కన్యాశుల్కము, కొండు బట్టీయము, బిల్హణీయం, ముత్యాలసరాలు మరియు పుత్తడిబొమ్మ పూర్ణమ్మ వంటి రచనలతో ఆనాటి సాంఘిక దురాచారాల మీద అక్షర దండయాత్ర చేసారు.

సమాజంలో సాంప్రదాయాలు, కట్టుబాట్లు మరియు ఆచారాలకు విఘాతము కల్గినప్పుడు కల్గించే దురాచారాలు సంఘంలో ప్రభలంగా ఉన్నప్పుడు వాటివల్ల మానవహక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు ప్రజలు వాటికి పీడుతులు అయినప్పుడు వాటివల్ల ఉత్పన్నమయ్యే సాంఘిక దురాచారాలను బయట పడవేయాటానికి అభ్యుదయభావాలు కల్గిన సంఘసంస్కర్తలు కొంతమంది తమ రచనల ద్వారా సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ప్రజలకు అర్ధమయ్యే భాషాలో రచనలు చేసి సమాజంలో చైతన్యం కలిగిస్తారు. మరియు రాబోయే కవులకు, సంఘసంస్కర్తలకు మార్గదర్శకులు అవుతారు. అటువంటి కోవకు చెందినవాడే అభ్యుదయ కవితాపితామహుడైన మన గురజాడ.

వ్యవహారిక భాషా ఉద్యమానికి గురజాడ అప్పారావు గారు తనవంతుగా తన రచనలతో గ్రాంధిక భాష కాకుండా వ్యవహారిక భాషను ఉపయోగించి సామాన్యులకు, అర్ధమయ్యే విధంగా రచనలు చేసారు. తమ రచనలతో చురుకు మనిపించగలరు, పగలబడి నవ్వించగలరు, పాఠకుని సరైన రీతిలో ఆలోచించేట్టు చేయగలరు, సాంఘిక దురాచారాలను ఎండగట్టగలరు. ఆయన సాహిత్యంలో అన్ని ప్రక్రియలలో అందవేసిన చేయి. ఆయన వ్యవహారిక భాషా ఉద్యమంలో తన సహధ్యాయి గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పనిచేసారు. తన రచనలలో ఆయన ఆధునిక దృక్పధంతో బాటు విశ్వ జనీనతను చాటి చెబుతాయి. విశ్వవిద్యాలయాలలో బోధన గ్రాంధికంలో జరగరాదని నినదించాడు. 1910 ఒక్క సంవత్సరంలో రాసిన కధానికలు, ముత్యాల సరాలు, దేశభక్తి గేయాలతో ఆధునిక భాషోద్యమాన్ని పుంతలు తొక్కించాడు. ఒక విధంగా శ్రీశ్రీ గారన్నట్లు ఈ రచనలన్నీ గురజాడ అడుగుజాడలు అవే మన భావిబాటలు.

గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి. వారి కన్యాశుల్కం నాటకానికి సాహితిలోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో ఆయన సృష్టించిన గిరిశం, మధురవాణి, రామప్పపంతులు

మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. కన్యాశుల్కం రచన ద్వారా ఆ రోజుల్లో ప్రబలంగా ఉన్న కన్యాశుల్కం మరియు వేశ్యావృత్తి వంటి దురాచారాలపై విమర్శ ఈ నాటకానికి కథ వస్తువు.

రాజభవనాల గోడల్లో వేలాడుతున్న కవితా కన్యకను భుజాన ఎత్తుకొని జనం దగ్గరకు తెచ్చిన మహాకవి గురజాడ. అంధ విశ్వాసాలపై సాహిత్యాన్ని పాశుపత్రాస్త్రంగా ప్రయోగించిన ఆయన గిడుగును స్ఫూర్తిగా తీసుకొని వ్యవహారిక భాషకు పెద్దపీట వేశారు. మనిషి చేసిన రాయిరప్పకు మహిమ కలదని సాగి మొక్కుతు మనిషి అంటే రాయిరప్పల కన్న కనిష్టంగా చూస్తావేమి బాలా .. అనీ దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్ అని ఎలుగెత్తారు. మంచి అన్నది మాల అయితే మాలనె నగుదున్ అంటూ వర్ణవ్యవస్థపై తిరుగుబాటు బావుటా ఎగరేశారు.

ఆయన రాసిన అత్యుత్తమ నాటకం కన్యాశుల్కం ఈ నాటకంలోని సంభాషణలు సూక్తులుగా సామెతలుగా ప్రసిద్ధికెక్కాయి. "తాంబూలాలిచ్చాం తన్నుకు చావండి", "ఎంకిపెళ్ళి సుబ్బి చావుకొచ్చింది", "నాతో మాట్లడమే ఒక ఎడ్యుకేషన్". "మనవాళ్ళు ఒట్టి వెధవాయిలోయ్". "ఓపీనియన్స్ అప్పుడప్పుడు చేంజ్ చేస్తుంటే గాని పొలిటిషియన్ కాదు" వంటి సంభాషణలు నేటికి చాలా మంది ఉపయోగిస్తున్నారు.

గ్రాంధిక భాషకు కాలం చెల్లిపోయిందని, "మంచిగతమును కొంచెమేనని", మతములన్నియి మాసిపోవును, జ్ఞానమొక్కటే నిలిచి వెలుగుననీ గుర్తించి తొలికోడై కూసిన గురజాడ తెలుగు సాహిత్య వినీలాకాశంలో ఓ ధ్రువతారగా నిలిచిపోయారు. గురజాడ జాతీయ దృక్పథానికి విశ్వమానవ, సౌభ్రాతృత్వానికి, విశాలదృష్టికి, అభ్యుదయ భావాలకి స్వర్ణపతాక, దేశభక్తి అనే గేయం నారాయణరెడ్డి ఈ గేయం వందేమాతరం, జనగణమన వంటిదని ప్రశంసించారు. కన్యాశుల్కం దురాచారాన్ని విమర్శిస్తూ గురజాడ రచించిన ఈ నాటకం భారతీయ భాషాల్లో వెలువడిన ఉత్తమొత్తమమైన రచనల్లో ఒకటి. పుత్తడిబొమ్మ పూర్ణమ్మ అనే సుప్రసిద్ధ గేయం ఆయన రచనల్లో మరొకటి. దీని ఇతివృత్తం కూడా కన్యాశుల్కం, దురాచారమే.

ఒక వ్యక్తి విజయం తాను నిర్దేశించుకొన్న ఉదారభావాలతో సాంఘిక దురాచారాలను సమాజం నుండి పారద్రోలలంటే సహనముతో పాటు నీతి, నిజాయితీలు, దృఢసంకల్పం కల్గి ఉండటంతో పాటు తన రచనల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని కాంక్షించిన ఉదారవాది, వ్యవహారిక

ఉద్యమకర్త మరియు సాహిత్యవేత్త మన గురజాడ. "స్వంతలాభం కొంతమానకొని పొరుగు వాడికి తోడు పడాలని" మరియు "దేశమంటే మట్టికాదోయి, దేశమంటే మనుషులోయి" అని తన రచనల ద్వారా సమాజంలో పేరుకుపోయిన సాంఘిక దురాచారాలపై సమరశంఖం పూరించారు. వ్యవహారిక భాషను సామాన్యులకు దగ్గర చేయడంతో పాటు విశ్వవిద్యాలయాలలో తెలుగు వ్యవహారిక భాషను అమలు పర్చిన ఘనుడు. తెలుగు జాతికి అడుగు తెలుగు భాషకు అడుగుజాడగా మరియు నేటి తెలుగు వ్యవహారిక భాషకు తెలుగు వెలుగుగా బహుముఖ పాత్రలు పోషించిన సాహితీ వేత్త మరియు సంఘసంస్కర్త మన గురజాడ.

గురజాడ అప్పారావు గారు పుత్తడిబొమ్మ పూర్ణమ్మ పద్యకావ్యం మన సాంఘిక జీవనంలో గొప్ప మార్పుకు కారణమైనది. గురజాడ అప్పారావు గారు బాల్య వివాహాలను రద్దు చేయుటకు ఎంతో కృషి చేసారు. వారి ప్రయత్నాల ప్రతిఫలంగా ఇప్పుడు మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బాల్యవివాహాలను రద్దు చేయడం జరిగింది. అంతేకాక అట్టి చర్యలకు పాల్పడే వారు చట్ట పరంగా శిక్షార్హులు.

"అన్నదమ్ముల వలె జాతులు, మతములన్నీ మెలగవలెనోయి" అని చెప్పిన గురజాడ మాటలు మన రాజ్యంగ ప్రవేశికలో పేర్కొన్న సామ్యావాద, లౌకిక, ప్రజాస్వామ్య భావాలకు వారి మానవత్వం మరియు ఆధునిక భావాలకు ప్రతిరూపం. అంతేకాదు అన్ని మతములు, జాతులు మధ్య విశ్వమానవ సౌభ్రాతృత్వమును కోరుకున్న సంఘసంస్కర్త. దీనికి నిదర్శనమే ఈ పద్యం "మతం వేరైతేను యేమోయి, మనసు వొక్కటై మనుషులుంటే, జాతి యన్నది లేచి పెరిగే లోకమున రాణించునోయి". భారత రాజ్యాంగంలో

ప్రవేశికల అంతర్భాగంగా ఉన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి ఉదార భావాలను తన రచనలలో పాత్రల ద్వారా రంజింప చేసాడు. అంతేకాదు ఆనాటి సాంఘిక దురాచారాలను తాను రచించిన రచనలలో పాత్రలను సృష్టించి ఆనాడు సంఘంలో ఉన్న దురాచారాలపై తిరుగుబాటు చేసాడు. అంతేకాదు 1948 డిసెంబరు 10న ఐరాస ఆమోదించిన విశ్వ మానవ హక్కుల ప్రకటనలో పేర్కొన సార్వజనీన సౌభ్రాతృత్వ భావనను తన రచనల ద్వారా వ్యాప్తి చేసాడు. తన రచనల ద్వారా ప్రజల మధ్య ఐక్యత, సమగ్రత ఉండాలని కాంక్షించాడు. ఈనాడు, మనదేశం మరియు ప్రపంచములో అనేక దేశాల్లో ప్రాంతీయ వాదం, వేర్పాటు వాదం తలెత్తి ప్రజల మధ్య ఐక్యత భావం దెబ్బతింటుంది. అవినీతి, తీవ్రవాదం, కులతత్వం, వంటి రుగ్మతల సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయి.

మహిళలు మరియు ఆడపిల్లలు అక్రమ రవాణా, లైంగిక విశృంఖులత్వం, పేదరికం మరియు నిరక్షరాస్యత వంటి సమస్యలు సమాజాన్ని పట్టి పీడుస్తున్నాయి. ఇటువంటి సమస్యల పరిష్కారానికి గురజాడ వారు తన రచనల ద్వారా పేర్కొన భావాలు నేటి సమాజంలో ఉన్న ఈ దురాచారాలను సమాజం నుండి పార ద్రోలటంలో ఎంతగానో పనిచేస్తాయి అనడంలో సందేహమేమి లేదు. భారతదేశ జనాభాలో 60% యువకులు కల్గి ఉన్న దేశం. ఈ దేశం గురజాడ వారి అడుగు జాడల్లో దేశ భవిష్యతను తీర్చిదిద్దగలిగితే దేశంలో ఉన్న సాంఘిక దురాచారాలు గాని, కుల, మత, ప్రాంతీయతత్వాలు గాని పెచ్చరిల్లవు.

సమాజ మరియు సాహితీ రంగాల్లో విశేష కృషి చేసిన వారిలో గురజాడ గారితో పాటు కందుకూరి విరేశలింగం పంతులు మరియు గిడుగు రామూర్తి పంతులుగారు పనిచేసారు. ఈయన తన రచనల ద్వారా మతములన్నీ మాసిపోవును, జ్ఞాన మొక్కటి నిలిచిపోవును అని నినదించిన దీశాలి. ఎల్ల లోకములు ఒక ఇల్లు కావాలని, జాతి, మత విబేధాలు లేని సమాజాన్ని కాంక్షించిన విశాల భావాలు కల్గిన వ్యక్తి మన గురజాడ.

ఆనాడు సమాజంలో సాంఘిక దురాచారంగా ఉన్న కన్యాశుల్కం నేడు వేరే రూపంలో భారతదేశంలో ఆడపిల్లలు మగపిల్లల కంటే తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల కొన్ని రాష్ట్రాలలో, కొన్ని కులాల్లో ఆడపిల్లలను కనడం మానేయడం వల్ల ఆ ప్రభావం ఆయా కులాలపై పడి వారి మగపిల్లలకు పెళ్ళిళ్ళుకు ఆడపిల్లలు లేకపోవడం దురదృష్టం. శ్రీశ్రీ తన విప్లవ భావాలకు గురజాడ వారి అభ్యుదయ భావాలను తీసుకొని రచనలు సాగించడం మరియు గురజాడ వారిని తన గురువుగా భావించి రచనలు సాగించాడు.

తెలుగు వ్యవహారిక భాషను ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉపయోగిచండం మరియు స్కూలు, కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలలో తెలుగు వ్యవహారిక భాషను అమలు పర్చడం వ్యవహారిక భాష వేత్త అయిన గురజాడను గౌరవించడమే.

గురజాడ తన రచనలలో స్త్రీ స్వాతంత్ర్యాన్ని గౌరవించాడు. గురజాడ తన రచనల్లో స్త్రీని చదువుకున్న మహిళ, సంస్కారవంతమైన మహిళ మరియు సంపన్న మహిళగా మరియు అన్ని విషయాలలో సాధికారకత కల్గిన ఉన్నత వ్యక్తిత్వం మహిళగా చిత్రీకరించాడు.

సి. నారాయణరెడ్డి సహడోక్తులు ఇవి: "సాహిత్యము ఏ కొందరి సోత్తోయును కొన్న కాలములో అది ప్రజల సొమ్మని ఉదారముగా పంచిపెట్టిన సౌమ్యశాలి. ఆయన కందుకూరి సాంఘిక విప్లవమును, గిడుగు భాషా విపల్వమును తనలో సమన్వయించుకొని సరిక్రొత్త సాహిత్య విసల్వము లేవనెత్తిన నవయుగ వైతాళికుడాయన.

ఆయన చేతి చలువతో అస్పృశ్యముగా పడియున్న వాడుకభాష అందలమెక్కినది. గురజాడ అప్పారావు అక్షరాల భ్రష్ట సష్ట "బ్రతికి, చచ్చియు ప్రజలకెవ్వడు బ్రీతి నుర్చునా, వాడే ధన్యుడు" నవ్య కవిత్వానికి అడుగుజాడ గురజాడ క్రొత్తపాతల మేలు కలయికతో తెలుగువారి మత్తు వదల గొట్టిన భావ విప్లవకారుడు అప్పారావు".

"దేవులపల్లి కృష్ణశాస్త్రి" గారు "గురజాడ 1915లో చనిపోలేదు, అపుడే ఆయన జీవించడం ప్రారంభించాడు" అని చెప్పడం జరిగింది. "కన్యాశుల్కం నాటకానికి సాటిరాగల రచన భారతీయ సాహిత్యంలో మృచ్ఛకటికం తప్ప మరోటి లేదు" అని శ్రీశ్రీ గురజాడ కన్యాశుల్కం గురించి వ్యాఖ్యనించారు. శ్రీశ్రీ అభిప్రాయంలో "కన్యాశుల్కం" భీభత్సరసప్రధానమైన విషాదాంత నాటకం . "దేశమును ప్రేమించుమన్న, మంచి అన్నది పెంచుమన్నా, ఒట్టిమాటలు కట్టిపెట్టవోయి గట్టిమేలు తలపెట్టవోయి" అనే గేయం ప్రజల్లో దేశ భక్తిని ప్రబోధించడమే కాదు దేశాభివృద్ధికై ప్రజలను కార్యోన్ముఖులను చేసింది. ఈ దేశభక్తి గీతం ద్వారా ప్రజలు శారీరకంగా బలంగా ఉండటమే కాదు మానసికంగా ధృఢంగా ఉండాలని కాంక్షించాడు. "ఆధునిక మహిళ భారత దేశ చరిత్రను పునర్లిఖిస్తుందని ఆనాడే చెప్పిన అభ్యుదయవాది. అంతేకాదు స్వదేశీ వాదమును బలపరిచాడు. కవిత్రయమంటే తిక్కన, వేమన, గురజాడ అని గురజాడపై తనకున్న అభిమానాన్ని శ్రీరంగశ్రీనివాసరావు చాటాకున్నాడు. సమాజంలో పేరుకుపోయిన దురాచారాలను ఎలుగెత్తి చాటిన గురజాడ తర్వాతి కవులకు మార్గదర్శకుడైనాడు. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదుపొందిన అప్పారావు గారు, తెలుగు, సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. ఆయనకు కవిశేఖర అనే బిరుదు కూడా ఉంది. ఆంధ్రసాహిత్య పరిషత్‌ను ఆయన ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. విశ్వవిద్యాలయాలలో పాఠ్య ప్రణాళికలో వ్యవహారిక భాషను ప్రవేశ పెట్టిన ఘనుడు. "చెట్టపట్టాల్ పట్టుకొని, దేశస్థులంతా నడువవలెనని" అని చెప్పి దేశ ప్రజల మధ్య ఐక్యత మరియు సౌభ్రాతృత్వం ఉండాలని చాటి చెప్పాడు.

గురజాడ వారి అభ్యుదయ భావాలు, సాంఘిక దురాచారాలపై తిరుగుబాటు, వ్యవహారిక భాషను సామాన్యప్రజలకు త రచనల ద్వారా చేరవేయడంలో ఆయన చేసిన కృషి భావితరాలకు అడుగు జాడలు. ఆయన ఆశయాలు, ఆదర్శాలు. నే యువత వంట బట్టించుకొంటే నేడు దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారములు చూపవచ్చు నేడు ఆడపిల్ల మహిళలుపై జరుగుతున్న ఆకృత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనాలంటే మనమందరం కలిసికట్టుగా గురజాడ వారి ఆశయా మరియు ఆదర్శాలను అమలు పర్చడంలో కృతకృత్యులం కావాలి. అదే మనము ఆయనకిచ్చే గొప్ప బహుమానం.

**పాదసూచికలు:**

1. తెలుగులో కవితోద్యమాలు – తెలుగు అకాడమీ, 2015
2. గురజాడ సాహిత్య సర్వస్వం – తెలుగు అకాడమీ, 2012
3. తెలుగు సాహిత్యం – చారిత్రక భూమి –కెకె రంఘనాధా చార్యులు
4. ఆధునిక తెలుగు కవిత్వంలో విప్లవ ధోరణలు – ఒక విశ్లేషణ – గంగాధర్
5. ఆధునికాంధ్ర కవితాసమీక్ష – ఆచార్య కాకర్ల వెంకట నరసింహం
6. కన్యాశుల్కం నాటక కళ – తిరుమల రావు

-----

1, 2022, 11:33